RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి131 పేజీలు 04 శనివారం25అక్టోబర్2025

# పురపాలికలకు భారీ నజరానా

- ముస్సిపాలిటీలకు రూ.2,780 కోట్లు
- నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2,432 పనులకు ఆమోదం..
- కొత్త మున్సిపాలిటీలకు రూ. 15 కోట్లు..
- కొత్త మున్సిపల్ కార్పొరేషన్లకు రూ.30 కోట్లు



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలోని మున్సిపాలిటీ ల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభు త్వం భారీగా నిధులు విడుదల చేసింది. ఒకే సారి రూ. 2,780 కోట్లు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధులను తెలంగాణ కోర్ అర్బన్ సిటీ మినహాయించి.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 138 మున్సిపాలిటీలు, కొత్తగా ఏర్పాటైన కార్పొరేషన్లలో ఖర్చు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కొత్త మున్సిపాలిటీలు, కొత్త గ్రామాలు విలీనమైన మున్సిపాలిటీల్లో పనులకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.


## జూబ్లీహిల్స్ బరిలో 58 మంది

మన సాక్షి గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు.జూబ్లీహిల్స్ లో మొత్తం ఓటర్ల సంఖ్య- 4,01,365 ఉండగా, పురుషులు- 2,08,561, మహిళలు 1,92,779 మంది ఉన్నారన్నారు.




## జాయింట్ కలెక్టర్ పదవి రద్దు..

మన సాక్షి గొంతుక డెస్క్ జాయింట్ కలెక్టర్ పదవిని రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లను ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.క్రమంలో అడమి భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి వస్తాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్.





## అడవులు జాతీయ ఆస్తి

మన సాక్షి గొంతుక డెస్క్ అడవులు జాతీయ ఆస్తి, వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అడవుల రక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు.అడవులను రక్షించుకునే విషయంలో రాజకీయాలకు తావుండదని.. రాజీకి తావుండదని స్పష్టం చేశారు

## జాగృతి జనం బాట

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టనున్న జనం బాట (ఈ నెల 25) నేటి నుంచి ప్రారంభం కాబోతుంది. నిజామాబాద్ జిల్లాలో ఆమె మొదటి రోజు జనం బాట యాత్ర చేపట్టనున్నారు.వరుసగా నాలుగు నెలలపాటు కవిత ప్రజల్లోనూ ఉంటూ ఈ యాత్ర చేయనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర, జిల్లాలు, అనుబంధ విభాగాల నూతన కార్యవర్గాలను కవిత శుక్రవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నియామకాలు వెంటనే అమలులోకి వస్తాయని తెలిపారు.



## కిలో టమాటా రూ.600..



మన సాక్షి గొంతుక డెస్క్ ఆఫ్ఘనిస్తాన్ నుండి ఆహార పదార్థాలు పాకిస్థాన్‌కు రాకపోవడంతో ధరలు తీవ్రంగా పెరగడం మొదలైంది. ముఖ్యంగా టమాటా ధర 400 శాతం వరకు పెరిగి, ఒక కిలో పాకిస్థాన్ కరెన్సీలో రూ.600కు విక్రయించబడుతోంది.

## మాటలు బోగస్ హామీలు బోగస్

### సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్

మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి.. పోలీసులు లేకుండా ఒక్క సారికి అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రా అని మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ చేశారు.కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చాడని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేశారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు.2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్ అని, రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడి పోయిందన్నారు. 'మాటలు బోగస్ హామీలు బోగస్, అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు, రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది, కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేశారు. కాంగ్రెస్‌ను జూబ్లిహిల్స్‌లో ఓడించాలి' అని హరీశ్ రావు పిలుపునిచ్చారు.



# అభివృద్ధిలో అగ్రగామిగా " స్టేషన్ ఘన్‌పూర్

## రెండేళ్ల కాలంలో 1388 కోట్ల నిధులు మంజూరు






స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 24, (మనసాక్షి గొంతుక):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుచున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు సామాజిక న్యాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి మరియు పంచాయతీ రాజ్ హ్యామ్ రోడ్ల అభివృద్ధికి మొదటి విడతలోనే 310కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండు ఏళ్లలోనే 1388కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. ఆదర్శవంతమైన పథకాలు అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ 5ఏళ్లతో పాటు వచ్చే 5 ఏళ్ళు కూడా ముఖ్యమంత్రి గా కొనసాగాలని ఆకాంక్షించారు. బీజేపీ, బిఆర్ఎస్ ఎన్ని పసలేని విమర్శలు చేసినా దేశంలో బిసి రిజర్వేషన్ల అమలు జరిగితే దాని పూర్తి క్రెడిట్ సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఆర్థిక సహాయం



అక్టోబర్ 24 మన సాక్షి గొంతుక
ఆత్మకూర్(ఎం)మండలం
రహీంఖాన్ పేట గ్రామంలో ముత్యాల బాల నర్సయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి,సహకారం తో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుధగాని లింగయ్యగౌడ్, మాజీ సర్పంచ్ పర్వతాలు,ఉపాధ్యక్షులు ఆవుల మల్లయ్య,మాజీ అధ్యక్షులు మేరుగు అంజయ్యగౌడ్,ఆలేరు నియోజకవర్గ కార్యదర్శి బండి నరేష్,ఆత్మకూరు మండల యూత్ ప్రధాన కార్యదర్శి దుంప పరశు రాములు,పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల సత్తయ్యగౌడ్, కమ్మంపాటి అంజయ్యగౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# మహిళా భద్రత మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన.




జగిత్యాల జిల్లా అక్టోబర్ 24 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గొల్లపెల్లిలో కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జరిగిన భరోసా కార్యక్రమంలో భాగంగా సుజాత, విద్యార్థుల ఉద్దేశించి ఏదైనా అన్యాయానికి గురైనప్పుడు బాధపడకుండా గోల్డెన్ సర్కిల్ స్టార్ ఫర్ ఫియర్ మంకీ మైండ్ థెరపీల ద్వారా ఒత్తిడి నుంచి బయటపడచ్చని, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని హితబోధ చేశారు. ఇదే కార్యక్రమంలో షీటీమ్స్ నుండి వచ్చిన పూజిత మేడం మాట్లాడుతూ విద్యార్థులకు ఫోక్సో చట్టం గురించి అవగాహన కలిగించారు అంతేకాకుండా గత నెల రోజులుగా జగిత్యాల గొల్లపెల్లి మండలంలో అమ్మాయిలపై జరుగుతున్న



సంఘటనలను ఉదాహరణలుగా చెప్పారు. ఇదే కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ నుండి వచ్చిన ట్రైనర్ శ్రీనివాస్ విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని దానికోసం కష్టపడాలని అంతేకాకుండా డ్రగ్స్ కు అలవాటు అయిన వారు ఎవరైనా ఉంటే వారి వివరాలను 1908 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని అంతేకాకుండా విద్యార్థులు జీవిత లక్ష్యాలు సాధించే విధంగా అనేక ప్రేరణ కలిగించే నిజ జీవిత సంఘటనను వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్య, స్టూడెంట్ కౌన్సిలర్ రాంప్రసాద్,కళాశాల అధ్యాపకులు ప్రసాద్ రాజు తిరుపతి బాలరాజు నాగలక్ష్మి శ్రీనివాస్ రత్నాకర్, సంతోష్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# మాటూరు పెద్ద ట్యాంకులోకి కలుషిత నీరు...

ఆ కలుషిత తాగునీరు నే ప్రజలకు సరఫరా చేస్తున్నారు.

అనేక అవస్థలు పడుతున్న మాటూరు విద్యానగర్ కాలనీ వాసులు..



మన సాక్షి గొంతుక న్యూస్//
మధిర ప్రతినిధి మంద అశోక్
మధిర మండల పరిధిలోని మాటూరు విద్యానగర్ కాలనీ వద్ద పెద్ద వాటర్ ట్యాంకు ను శుభ్రం గా కడగగా పోవటంతో మంచినీరు అలుషితనీరుగా మారిపోయాయి ఎర్ర రంగులోకి వస్తుందని అదే నీరును ప్రజలకు త్రాగేందుకు అందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.ఈ కలుషిత నీరు తాగితే అనేక రోగాలు బారిన ప్రజల పడతారని ఆ కాలనీవాసులు వాపోతున్నారు.ఇప్పటివరకు ట్యాంకును శుభ్రం చేయటం లేదని బ్లీచింగ్ కూడా సక్రమంగా వేయట్లేదని గ్రామస్తులు వాపోతున్నారు. కలుషితనీరు తాగితే విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.విధంగా గత కొద్ది రోజులుగా మాటూరు విద్యానగర్ కాలనీలో వీధి దీపాలు వెలగడంలేదని రాత్రి సమయంలో చీకటిగా కాలనీ అంతా ఉంటుందని కాలనీవాసులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా గ్రామ సెక్రటరీ కలగజేసుకుని వెంటనే పెద్ద వాటర్ ట్యాంకును శుభ్రం చేయించి శుభ్రమైన నీరుని అందించాలని కోరుతున్న ప్రజలు.

# దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించం



జగిత్యాల, అక్టోబర్, 24, మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)ఆత్మగౌరవం కంటే తమకు ఏది ముఖ్యం కాదని, దళిత జాతి ఆత్మ గౌరవానికి ఆటంకం కలిగితే ఎంతటి పోరాటానికైనా సిద్ధ మని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నాయకులు స్పష్టం చేశారు. ఆత్మగౌరవ విషయంలో రాజీపడటమంటే ప్రాణం లేని నిర్జీవంతో



సమానమని అభిప్రాయపడ్డారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షులు దుమల గంగారం మాదిగ ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై జరిగిన దాడి దేశంలోని దళిత ప్రజలందరిపై జరిగిన దాడిగా చూస్తున్నామని, ఇది దేశ ప్రజాస్వామిక విలువలపై, రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి జరిగినట్లేనని వీరు అన్నారు. జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ నవంబర్, 01,న హైదరాబాద్ లో దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. కోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై రాకేష్ కిషోర్ అనే అతను ఒక అడ్వకేట్ అయి ఉండి బూటును విసిరేశాడు. రాకేష్ కిషోర్ అడ్వకేట్ వృత్తిని రద్దు చేయాలని, కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్ మాదిగ, జిల్లా కార్యదర్శి సాంగేపు ముత్తు, ఉమెన్ రైట్స్ రాష్ట్ర నాయకులు నక్క గంగారం, జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపూ దివాకర్, మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు..



# అంగరంగ వైభవంగా జర్నలిస్ట్ కూతురి వివాహ వేడుక...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 24 హైదరాబాద్ బాలానగర్ గౌతమ్ నగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ రాజగోపాల్ కూతురి వివాహ వేడుక తెలంగాణ గార్డెన్ లో శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ ప్రముఖ రాజకీయ నాయకులు పోలీస్ అధికారులు ఇండస్ట్రీ ఓనర్స్ శ్రీనివాస్ నామ సుధాకర్ బాబు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. బంధుమిత్రుల కోలా హలం మధ్య వరుడు సంతోష్ వధువరుని నాగపూర్ణిమ మెడలో మంగళసూత్రం కట్టి తన జీవితంలోకి ఆహ్వానించారు. వేద పండితుల మంత్రోచ్చారణతో ఆ ప్రాంతం శుభ స్వాగతం పలికింది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నేతలు బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై వధూవరులను ఆశీర్వదించి అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పశువులను కాపాడుకోవడం మన బాధ్యత..





మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా పాడి రైతులు శ్రద్ధ వహించాలని,పశువులను కాపాడుకోవడం మన బాధ్యత అని బచ్చన్నపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం నాగప్రసాద్ అన్నారు. బచ్చన్నపేట మండలం, ఆలింపూర్ గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆవులకు,గేదెలకు సుమారు 230 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ15వ తేదీ నుంచి వచ్చే నెల 14 వరకు అన్ని గ్రామాల్లో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లోకి వచ్చే పశు వైద్య సిబ్బందికి సహకరించి, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నాగ ప్రసాద్ ,విజయ డైరీ చైర్మన్ యు ఉపేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది, ఎండి నజీరుద్దీన్ ,ఎం శ్రీధర్ బాబు, గోపాల మిత్రులు,వై ఆంజనేయులు గ్రామ రైతులు సిహెచ్ రాజిరెడ్డి ,సంతోష్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# కార్యకర్తకు ఆపదలో అండగా మాస పేట

## మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి పరామర్శించారు.జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,నక్క వాని గూడెం గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొయ్యడ శ్రీనివాస్ తండ్రి కొయ్యడ బాలరాజు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాని మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి పరామర్శించి ,మనోధైర్యాన్ని నింపి, నేనున్నానని భరోసా ఇచ్చి క్వింటాల్ బియ్యం సాయం గా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, తన దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబాన్ని ఆపదలో ఆదుకుంటానని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఓ బి సి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు బాలరాజు, కామెడీ అమృత రెడ్డి, అరుకల శ్రీనివాస్ ,గుండెని శ్రీనివాస్, ఎలగందుల బాలరాజు, తదితరులు, పాల్గొన్నారు.

# పత్తికొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

మన సాక్షి గొంతుక/ చేర్యాల మండల వీరన్నపేట గ్రామంలో మహేశ్వరీ పత్తి మిల్లు లో కొనుగోలు కేంద్రానీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత వెంకన్న సీసీఐ అధికారి హమీత్ , వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ రవి కుమార్ ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని నేరుగా సి సి ఐ కి పత్తి నీ విక్రయించి కనీస మద్దతు ధర 8110రూ”పొందగలరు.దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వంచే లైసెన్సు పొందిన వ్యాపారస్తులకు మాత్రమే పత్తిని అమ్మలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ జీవన్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మీనారాయణ, రామ్ రెడ్డి, లింగమూర్తి, భాను ప్రకాశ్ మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు, మిల్లు యజమానులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.









## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన పోలేపల్లి మల్లయ్య- చిన్న బిక్షపమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు పోలేపల్లి శేఖర్- మమత ల వివాహ మహోత్సవం శుక్రవారం కొప్పోలు క్రాంతి ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ వివాహ మహోత్సవానికి గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గాలి శ్రీనివాస్ గౌడ్,మండలి లింగయ్య యాదవ్,రావుల శ్రీనివాస్ గౌడ్,వడ్డెగోని రాంబాబు గౌడ్,పోలేపల్లి వెంకటయ్య, సైదులు,యువ నాయకులు వడ్డెగోని మల్లేష్ గౌడ్,షేక్ అలీ, పోలేపల్లి శేఖర్,పోలేపల్లి మహేష్, పోలేపల్లి సాయి,రవి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయ



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలో యువకులు గత ఆరు సంవత్సరాలుగా ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారు. ఇటీవల 25 రోజుల క్రితం ఆ గ్రామ యువకుడు ఆవుల నరేష్ మరణించడం జరిగింది. అతనికి పెళ్లయి ఇద్దరు చిన్న పిల్లలు కూడా ఉన్నారు. అతను చనిపోవడంతో చామలేడు గ్రామ యువకులు, స్నేహితులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని, శుక్రవారం రోజున 37000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ గ్రామ యువకులు ఆపద అంటే చాలామంది ముందుకు వస్తున్నారు. వీళ్లు చేసిన సహాయాలు చాలా ఉన్నాయి .గుర్రంపోడు మండలానికి చెందిన శేఖర్ అనే యువకుడు గత ఆరు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదం లో చనిపోవడంతో అతని భార్య కి 45000 వేల రూపాయలు, కరోనా టైంలో శివ చామలేడు గ్రామ యువకుడు కరోనాతో చనిపోవడంతో, అతని తల్లికి 90000 వేల రూపాయలు, పిట్టగూడం గ్రామానికి చెందిన కట్ట ఇస్తారు అనారోగ్యంతో చనిపోవడంతో అతను భార్య సైదమ్మకి క్లాస్మేట్స్ 40000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన వారిలో చామలేడు గ్రామానికి చెందినవారు కూడా ఉన్నారు, దాము యాదయ్య అనారోగ్యంతో చనిపోవడంతో అతను భార్యకి 35000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ గ్రామ యువకులే కాకుండా పక్కనున్న గ్రామాలలో మిత్రుల ద్వారా సేకరించి ఆపదలోన ఉన్నవారిని ఆదుకుంటున్నారు.వీటితోపాటు గ్రామంలో బొడ్రాయి, ఉమామహేశ్వర , కనకదుర్గమ్మ , ముత్యాలమ్మ దేవాలయములను కట్టడానికి యువకుల పాత్ర చాలా ఉన్నదని ఆ గ్రామ ప్రజలు చెబుతున్నారు. వీరు చేస్తున్న సేవలను గ్రామ , మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఆ గ్రామ యువకులు మాట్లాడుతూ ఆపద అనేది ఏదో ఒక రూపంలో వస్తుంటుంది, ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని, యువకులు ముందుకు రావాలని కోరుకుంటున్నారు.

# పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటాం.. కేఎల్ఆర్

## మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు.. సమత ప్రకాష్




(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పహాడీ షరీఫ్ లో.. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే, కేఎల్ఆర్ ఆదేశాల మేరకు.. నియోజకవర్గము మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్.. పహడి షరీఫ్ కి చేరుకొని.. భర్తను కోల్పోయిన నియోజకవర్గం మహిళా జనరల్ సెక్రెటరీ సయ్యద్ తపస్సు నీ పరామర్శించడం జరిగింది. పార్టీని నమ్ముకుని సేవలందించే ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే.. ప్రజల పార్టీ.. ప్రజా ప్రభుత్వం. నియోజకవర్గంలో ఎన్నో సేవలు అందించినటువంటి మహిళ జనరల్ సెక్రటరీ సయ్యద్ తపస్సు కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేస్తూ.. కేఎల్ఆర్ ఆదేశాల మేరకు సయ్యద్ తపస్ ని పరామర్శించడం జరిగిందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో..బడంపేట మున్సిపల్ అధ్యక్షురాలు అమృత నాయుడు మీర్పేట్ అధ్యక్షురాలు పద్మశ్రీ జలపల్లి అధ్యక్షురాలు నజీం సుల్తానా మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగింది



మన సాక్షి గొంతుక గోదావరిఖనిపాలకుర్తి మండలం గ్రామము.ఎల్కలపల్లి సొసైటీ భవనం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది.ఆ భవనం ప్రక్కనే ప్రభుత్వ పాఠశాల మరియు గ్రామపంచాయతీ కార్యాలయం ప్రజలకు అత్యవసరమైన వాటర్ ప్లాంట్ ఉండడం వల్ల ప్రతిరోజూ విద్యార్థులు,గ్రామస్తులు అక్కడ గుండా వెళ్తున్నారు.ఇటీవల ఆ భవనంలో పాములు మరియు విషజంతువులు తిరుగుతున్నాయి,దీంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.ఏ సమయంలోనైనా గోడలు కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు తెలిపారు.దీనిపై సంబంధిత అధికారులు ఈ భవనాన్ని తక్షణమే పరిశీలించి భద్రత చర్యలు తీసుకోవాలని,అవసరమైతే కూల్చివేయించి ఆ స్థలాన్ని ప్రజా ప్రయోజనాలకు పునర్నిర్మించాలని విజ్ఞప్తి ఈ సమస్యపై..గ్రామస్థుడు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు"" ప్రజల భద్రత కోసం అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు..

# నవంబర్ 12 తర్వాత సమ్మె కు పిలుపు నిస్తాం.

మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని..ఏఐటియుసి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎ.గౌస్ హెచ్చరిక కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచకుంటే నవంబర్ 12 తర్వాత సమ్మె కు పిలుపు నిస్తామని ఏఐటియుసి



హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎ గౌస్ హెచ్చరించారు. శుక్రవారం గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో జరిగిన హమాలీ కార్మికుల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మార్కెట్లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు పాత కూలీ రేట్లు చెల్లిస్తున్నారనీ, కొత్త గా కూలీ రేట్లు పెంచాలని గత మూడు సంవత్సరాల నుండి వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ కు విన్నవించినప్పటికినీ పట్టించుకోవడం లేదని, దీని పై కరీంనగర్ లోని జిల్లా లేబర్ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని దీని పై బుధవారం ఆయన కార్యాలయం లో చర్చించగా నవంబర్ 12 న సమస్యా పరిష్కారం కోసం మాట్లాడుకోవాలని ఆయన సూచించారని, నవంబర్ 12 న వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ కూలీ రేట్లు పెంచే విధంగా లేబర్ కమిషనర్ వద్ద కు రావాలని, లేకుంటే నవంబర్ 12 తర్వాత సమ్మె కు పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, గాలిపెల్లి సతీష్, రాంచందర్ జానీమియ బండారి రవి తదితరులు పాల్గొన్నారు.



## రామగుండంలో 1800 మెగావట్ల పవర్ ప్లాంట్

# త్వరలో ప్రారంభించాలని

మన సాక్షి గొంతుక గోదావరిఖనిముఖ్యమంత్రి తో.మాట్లాడి రామగుండం మున్సిపాల్ కు 40 కోట్లు సాంక్షన్ చేపించిన శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం నియోజవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు సాంక్షన్ చేయాలని కోరగా ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి స్థానికులంగా స్పందించి వెంటనే రామగుండం మున్సిపల్ డెవలప్మెంట్ కోసం 40 కోట్లు చేయడం జరిగింది ముఖ్యమంత్రి రామగుండం నియోజవర్గ ప్రజల తరఫునుంచి ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ రామగుండంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ త్వరలో ప్రారంభించాలని ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కోరిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ సందర్భంగా స్థానిక పరిశ్రమల స్థాపన గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ప్రధానంగా రామగుండంలో1బి800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ విద్యుత్ ప్లాంట్ త్వరలో పనులు ప్రారంభించాలని కోరారు దీనితో భవిష్యత్తులో సూపర్ క్రిటికల్ విద్యుత్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి అడుగులు పడనున్నాయి.అంతే కాకుండా రామగుండం నియోజకవర్గంలోని పాలకుర్తి మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయడం వల్ల తాగు, సాగు నీటికి ఎలాంటి కొరత ఉండదని పేర్కొన్నారు. ఈ విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. తద్వారా గ్రామాలకు తాగు నీరు, పంటలు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు పై చర్చించారు.



## ఏనుగు జంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన

# మంచిరెడ్డి కిషన్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తుర్క గూడ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు , ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏనుగు బుచ్చిరెడ్డి తండ్రి ఏనుగు జంగారెడ్డి బుధవారం మరణించారు.ఈ విషయం తెలుసుకొని శుక్రవారం తుర్కగూడలో వారి కుటుంబసభ్యులను పరామర్శించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు , ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి , మాజీ సర్పంచ్ కత్తుల పవిత్రకుమార్ , శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్ , గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్ , వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి , ప్రేమ్ కుమార్, కొండ్రు రవి తదితరులు పాల్గొన్నారు.



## మాకు న్యాయం చేయండి సార్

# సరస్వతిగూడా గ్రామస్తులు

### సరస్వతిగూడ భూ సమస్యలపై కేఎల్ఆర్ తో భేటీ

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సరస్వతిగూడలో నెలకొన్న భూ సమస్యలు తీర్చాలని ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన్ను కలిసి భూములపై ఉన్న వివాదాలను వివరించారు.ఎలాంటి వివాదాలకు తావులేకుండా ప్రభుత్వ అధికారులతో రీ – సర్వే చేయించి ఇరువర్గాలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు కేఎల్ఆర్.

## నాళాను రైతుల పొలంలోకి ఎందుకు మార్చారని ఫతేపూర్ (అయ్యప్ప రెడ్డిగూడెం) రైతుల ఆవేదన



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):వెంచర్ లో ఉన్న నాళాను రైతుల పొలాలలోకి ఎందుకు మార్చారని ఫతేపూర్ (అయ్యప్ప రెడ్డిగూడెం) కు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళితే శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప రెడ్డి గూడెం వార్డుకు చెందిన రైతుల భూములు ఫతేపూర్ వార్డ్ శివారులో సర్వే నెంబర్ 24, 25 లో ఉన్నాయి. అదే వార్డులో హెూమ్స్ విల్లాలు నిర్మించారు. సర్వే నెంబర్ 24 లో ఉన్న నాలా నక్ష ప్రకారంగా కాకుండా వేరే విధంగా వెంచర్ వారికి అనుకూలంగా మార్చి వెంచర్ వారి భూమిలో ఉన్న నాలాను రైతుల పొలాల్లోకి మార్చారు. ఎందుకు నాలాను మా భూముల పక్కన మార్చారని ఇరిగేషన్ అధికారులను రైతులు అడగగా వారు మా దగ్గర సర్వే రిపోర్ట్ ఉంది దాని ప్రకారంగా చేశామని సమాధానం ఇచ్చారు.ఈ నాలా గురించి ఎన్ని దరఖాస్తులు ఇచ్చిన ఎటువంటి స్పందన అధికారులు ఇవ్వలేదని రైతులు మీడియా ముందు వాపోయారు. ఈనెల తొమ్మిదవ తేదీన గవర్నమెంట్ సర్వేకు అప్లై చేశామని రైతులు చెప్పారు. సర్వేయర్ 22వ తేదీన సర్వే రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. 50 – 60 ఏళ్ల నుండి పొలాల మీద వ్యవసాయం చేసుకుంటున్నామని, ఆస్తి నష్టం కలగకుండా మాకు తగిన న్యాయం చేయాలని రైతులు అధికారులను కోరారు. కార్యక్రమంలో సానిక కృష్ణ, ఆంజనేయులు, సుధాకర్, శేఖర్, శ్రీశైలం, ఆంజనేయులు, రాజకుమార్, రాములు, లోకేష్ ఉన్నారు.

## పదివేల ఇంకుడు గుంతల

# నిర్మాణమే లక్ష్యం



మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా: భూగర్భ జలాల సంరక్షణలో భా గంగా ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ సూ చించారు. గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికా రులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ జలశక్తి అభి యాన్ పథకం కింద రామగుండం నగర పరిధిలో డిసెంబర్ 31 నాటికి పది వేల ఇంకుడు గుంతలను నిర్మించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపా రు. ఈ లక్ష్య సాధనలో భాగంగా వార్డు అధికారులు తమ సహాయకులు,ఆర్పీలతో కలిసి ఇంటింటా సర్వే నిర్వహించి, ఇప్పటికే ఇంకుడు గుంతలు ఉన్న ఇళ్ల వివరాలు, లేని ఇళ్ల వివరాలు, అలాగే గుంత నిర్మా ణానికి అనుకూలత వంటి సమాచారం ఈ నెలాఖరు లోగా సమర్పించాలని ఆదేశించారు. నగర పాలక సంస్థ ద్వారా అవసరమైతే గుంతలు నిర్మించబడి, స్వ యంగా నిర్మించుకునే ఇంటి యజమానులకు ఆస్తిపన్నులో 10 శాతం రాయితీ లభిస్తుందని ఆమె తెలి పారు. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించాలని అధి కారులు కోరారు. అదనంగా, నల్లా కనెక్షన్ వివరా లను అమృతం యాప్లో నమోదు చేయాలని సూచిం చారు. పైలట్ ప్రాజెక్ట్ కింద ఎన్టీపీసీ హెలిప్యాడ్ ట్యాంక్ పరిధిలో 24 గంటల మంచినీటి సరఫరా కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధమవుతోందని వెల్ల డించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్, సూపరింటెండింగ్ ఇంజనీర్ గురు వీర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, సెక్రటరీ ఉమా మహేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, ఆర్ఓ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆధ్వర్యంలో

# ఓపెన్ హౌస్ కార్యక్రమం.






జగిత్యాల జిల్లా అక్టోబర్ 24 మన సాక్షి గుంతక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)శుక్రవారం గొల్లపెల్లి పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక గొల్లపెల్లి ఎస్సై యం.కృష్ణ సాగర్ రెడ్డి,ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో గొల్లపెల్లి జెడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు హాజరై , పోలీస్ స్టేషన్లో గల ఎస్ హెచ్ ఓ ఆఫీస్ ,రిసెప్షన్ సెంటర్, లాకప్, బెల్ ఆఫ్ ఏ.ఆ.యం, వి.హెచ్.ఎఫ్ సెట్,డయల్ 100 పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, అందరూ ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించినారు. ఇట్టి ఓపెన్ హౌస్ కార్యక్రమానికి జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది హాజరైనారు.

## గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రాజ్యాంగపరంగా వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని గ్రామ అభివృద్ధి లో పాలుపంచుకోవడానికి స్థానిక ఎన్నిక బరిలో నిల్చోవడానికి సిద్ధంగా ఉన్నట్లు నంది వనపర్తి గ్రామ నివాసి గోరటి వెంకటేశం తెలిపారు. ఈ సందర్భంగా శు క్రవారం అయన యాచారం లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ లో భాగంగా నంది వనపర్తి సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సీ రావడంతో ఎన్నికల బరిలో నిల్చోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామంలో ప్రాథమిక విద్య చదువుతున్న విద్యార్థుల నుంచే చదువుపై ఆసక్తి పెరిగేలా, నైపుణ్యాన్ని పెంచుకునే విధంగా కంప్యూటర్ విద్యను ప్రోత్సహిస్తానని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి కమ్యూనిటీ భవనాల్లో కంప్యూటర్లు అందించి, గ్రామంలో ఉండే విద్యావంతులైన విద్యార్థులచే శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందిస్తామని,విద్యార్థులకు సాయంత్రం ట్యూషన్, గ్రామ లైబ్రరీ, క్రీడా సామాగ్రితో సమకూరిన అవుట్ డోర్, ఇండోర్ ఆటలను ఆడిస్తూ, టోర్నమెంట్లు నిర్వహించి క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీస్తానని తెలిపారు. అన్ని రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పనిచేస్తానని నంది వనపర్తి గ్రామ ప్రజలు ఆశీర్వదించాలని గోరటి వెంకటేశం కోరారు.


# పశువుల దావకాన లేక రైతులం ఇబ్బంది పడుతున్నారు  పెద్దపులి నాగారం రైతులు.



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 24:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామ రైతులు పశువుల దావకాన లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామ పరిసర ప్రాంతాల్లో పశువుల వైద్యశాల లేకపోవడంతో పశువులకు వ్యాధులు వచ్చినప్పుడు చికిత్స చేయించేందుకు దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యూచర్ సిటీ,శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి సమీపంలో ఉన్న పెద్దపులి నాగారం గ్రామ రైతులు అధికంగా పశువుల పెంపకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.పశువులకు వ్యాధులు వచ్చినప్పుడు సమీపంలోని చిన్న గోల్కొండ పశువైద్యశాలకు వెళ్ళినా మీ ఊరు మా పరిధిలోకి రాదు అంటూ అక్కడి అధికారులు తిరస్కరిస్తున్నారని రైతులు తెలిపారు.దీంతో దాదాపు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న దుబ్బచెర్ల పశువైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాల్సి వస్తోందని,రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇది చాలా ఇబ్బందిగా మారిందని వారు పేర్కొన్నారు.మా ఊరికి పశువుల దావకాన ఏర్పాటు చేస్తే గ్రామ రైతులకు ఎంతో ఉపశమనం లభిస్తుంది.అలాగే మా చుట్టుపక్కల ఉన్న పడమటి తండా,నందుపల్లి,చిన్న తండాల రైతులకు కూడా మేలు జరుగుతుంది అని పెద్దపులి నాగారం రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# యువతి మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన యువతి కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నం చేసింది.యువతి   ఆర్థిక సమస్యల కారణంగా తలెత్తిన వివాదంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా కుటుంబ సభ్యులు గమనించి మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఓరుగంటి మహేష్ గౌడ్ గృహ ప్రవేశంలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామానికి చెందిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎంఎన్ ఆర్ యువసేన టీం సభ్యులు ఓరుగంటి మహేష్ గౌడ్ శుక్రవారం గృహప్రవేశం, సత్యనారాయణ స్వామి వ్రతం, వడి బియ్యం పోసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని, మా కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఆయనతోపాటు నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, నాగరాజు గౌడ్, వెంకటేష్ గౌడ్, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

# పేకాట ఆడుతున్న 9 మంది  పై కేసు నమోదు

**-33 వేల రెండు వందల నగదు -9 మందిపై కేసు నమోదు**



జగిత్యాల జిల్లా అక్టోబర్ 24 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట గ్రామ శివారులో గల ఒక గొర్రెల పారం లో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తన సిబ్బందితో దాడి చేయగా పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులనుఅదుపులోకి వారి పై కేసు నమోదు  చేశారు. వారి వద్ద నుండి 33 వేల రెండు వందల రూపాయల  నగదు స్వాధీనం చేసుకొని పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు  తెలిపారు.జూదం ఆడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ప్రభుత్వ ఆసుపత్రులలో సుఖ ప్రసవాలు పెంచాలి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్తెలంగాణ ఆరోగ్యశాఖ కమిషనర్,జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,తెలంగాణ వైద్య విధానపరిషత్ సంయుక్తంగా  స్థానిక మధిర రిక్రాయేషన్ క్లబ్ లో మధిర ప్రభుత్వ హాస్పటల్  పీహెచ్ సీ బనిగండ్లపాడు, పీహెచ్ సీ మాటూరుపేట, పీహెచ్ సీ దెందుకూరు వైద్య అధికారులు,పారా మెడికల్ సిబ్బంది,నర్సింగ్ ఆఫీసర్స్ సిబ్బంది కలిపి ప్రత్యేక ప్రభుత్వ హాస్పిటల్ లో సుఖ ప్రసవాలు పెంచాలి అనే విషయం మీద సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం మధిర సివిల్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కనక పుడి అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరుపున జిల్లా మాతాశిశు సంరక్షణ ప్రోగ్రాం,జిల్లా అసంక్రమిక (ఎన్ సి డి)వ్యాదుల నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని హాస్పిటల్ కానుపు మీద ప్రత్యేక దృష్టి పెట్టి డాక్టర్ లు డెలివరీలు పెంచాలని,దీనికి క్రింది స్థాయి పారామెడికల్ సిబ్బంది సూపర్ వైజర్ క్యాడర్ లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు హెచ్ఈఓ లు నర్సింగ్ ఆఫీసర్లు అందరూ ప్రతి గర్భిణీ స్త్రీ కీ సంపూర్ణ ముగా ఆరోగ్య సేవలు అందించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్,పీహెచ్ సీ  డాక్టర్ లు వీరబాబు,పృథ్వీ రాజ్,ప్రశాంత్ రామ్మోహన్ నాయక్,మోదుగు వెంటేశ్వర్లు, శ్రీనివాస్ రావు,షహనాజ్  తదితరడాక్టర్ బృందం వివధా పారామెడికల్ సిబ్బంది ఆశ నోడల్ పర్సన్ లు పల్లె దావఖాన్ సిబ్బంది బీడీకే సిబ్బంది ఎఎన్ఎమ్ లు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ దాన్యాన్ని విక్రాయించి మద్దతు ధర పొందాలని అన్నారు.కేంద్ర నిర్వాహకులు అన్ని రకాల మౌళిక వసతులు రైతులకు కల్పించాలని ఆయన అన్నారు. పిఏసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి మాట్లాడుతూ జిన్నాయిచింత,పోచంపల్లి గ్రామాల్లో త్వరలో మరో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఓ పాంత్య నాయక్, ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు,ఏఓ మాధవరెడ్డి,ఎంపిడివో మేకల విజయ్ భాస్కర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్,మాజీ ఎంపిపి చనమళ్ళ జగదీష్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్ రెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ కొత్త నాగరాజు, వెలుగు యాదయ్య,పిఏసిఎస్ సిబ్బంది, రైతులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతంలోని

# ప్రజలకు శుభవార్త



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంత ప్రజలు శ్రీశైలం సందర్శించడానికి ఇబ్రహీంపట్నం డిపో నుండి చక్కని అవకాశం ఉందని డిపో మేనేజర్ వెంకట నర్సప్ప  తెలిపారు. మెట్రో డీలక్స్ లో  పెద్దలకు కేవలం 1200 రూపాయలు,పిల్లలకు 1000రూపాయలు  మాత్రమే చెల్లించాలన్నారు. నవంబర్ 1 మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి శ్రీశైలం డ్యాం,సాక్షి గణపతి,శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనం,తిరిగి ఉమామహేశ్వరం సందర్శించితర్వాత రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఇబ్రహీంపట్నం చేరుకుంటుందని అన్నారు.ముఖ్యంగా 35 మంది భక్తులు ఉన్నచో వారి దగ్గరికి బస్సు వస్తుందని, తెలిపారు. ఈ యాత్రలో టీ, టిఫిన్ లు ఎవరికి వారే భరించుకోవలెను.ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని, కోరారు. ఆన్లైన్లో, ఫోన్ పే, గూగుల్ పే లో   కూడా మీ యొక్క సీట్ రిజర్వేషన్ తీసుకోవాలంటే ఈ క్రింది నెంబర్లను 8008822244,9866336621 సంప్రదించాలని అన్నారు.

# వ్యవసాయ మార్కెట్ లో ఘనంగా దీపావళి లక్ష్మీ పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం దీపావళి ముహూర్తం లో భాగంగా వేద పండితుచే లక్ష్మి పూజలు నిర్వహించడం జరిగింది.దీపావళి సందర్భంగా అనవాయితీలో భాగంగా దీపావళి లక్ష్మీ పూజలు ఘనంగా



నిర్వహించి ధాన్యం కొనుగోలు ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్,మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు (శివ),డైరెక్టర్లు బానోతు బన్సి నాయక్ ,నామాల శ్రీనివాస్, నాగబండి రవీందర్,తోటకూరి రమేష్ యాదవ్,ఎండీ భాష్మియా బంధ కుమార్,పర్ష సిద్దేశ్,వ్యాపారులు పజ్జూరి జయహరి,కనుగంటి ముత్తయ్య,మాశెట్టి వెంకన్న, మాశెట్టి అశోక్,బచ్చు రమేష్, గాదె శ్రీనివాస్,యంసని శ్రీనివాస్,ద్వారక బజాజ్, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,నాయకులు కరుణాకర్ రెడ్డి,రైతు సంఘం నాయకులు చందు నాయక్,మధు,హమాలీ సంఘం నాయకులు,రైతులు,ప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# కాంగ్రెస్ పార్టీ నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర పట్టణానికి చెందిన ఇల్లెందుల పాడు గ్రామ వాస్తవ్యులు మారుపోగు జానీ రజిని దంపతుల అన్నయ్య వదిన కుమార్తె బ్యుల సుజిత్ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మదిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ నాలుగవ డివిజన్ అధ్యక్షులు సామినేని రామనాథం మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య పట్టణ బీసీ సెల్ ఉద్దండయ్య పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోటా డేవిడ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తాల్లూరు రూబెన్ తాళ్లూరి భాస్కర్ మారపోగుల లాజరు మారపోగు ఆడం మారపోగు ప్రభుదాన%శీ% తదితరులు పాల్గొన్నారు.



## వనమా సూరి ని పరామర్శించిన
# ఆర్యవైశ్య ప్రముఖులు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు వనమా సూరికి ప్రమాదవశాత్తు కాలు ప్రాక్చర్ అయినందున వారిని మధిర ఆర్యవైశ్య ప్రముఖులు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్, మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి,మాజీ మండల అధ్యక్షులు పల్లబోతు ప్రసాదరావు,శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రధాన కార్యదర్శి కుంచం కృష్ణారావు,మండల ప్రధాన కార్యదర్శి కాజా చక్రధర్ రావు,మండల కోశాధికారి చెడే రామకోటేశ్వర రావు, మండల ఉపాధ్యక్షులు కొప్పురావూరి రామ యోగేశ్వరరావు,తాడికొండ రాము,బండారు కృష్ణారావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై దాడి
## అయిదుగురు పేకాటరాయలు అరెస్ట్ ఒకరు పరారీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సాంబయ్య ఫార్మ్ హౌస్ కు ముందు ఉన్న వరండాలో పేకాట ఆడుతున్న ఐదుగురుని శుక్రవారం ఆదిభట్ల పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం... ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో సాంబయ్య ఫామ్ హౌస్ కు ముందు ఉన్న రెండాలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడి చేసి పల్లె సాంబయ్య, కందికంటి మహిరాజ్, గజ్జల నరసింహ, పల్లె ప్రకాష్, బుద్ధుల భాస్కర్ అనే ఐదుగురిని అరెస్టు చేశారు. పట్టుబడి చేసే సమయంలో భూపతి గల రాజు అనే వ్యక్తి పారిపోయాడు. పట్టుబడిన వ్యక్తుల నుండి రూ.25,050/-రూపాయలు, 05 మొబైల్ ఫోన్స్, రెండు పేకాట సెట్ ముక్కలను ఆదిభట్ల పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు.



## ఉపాధ్యాయుని సస్పెన్షన్‌పై ఎర్రగడ్డ
# గ్రామ ప్రజల ఆగ్రహం

ఎంఈఓ కార్యాలయం ముందు విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

**తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్.**

తిరుమలాయపాలెం అక్టోబర్ 24 //మన సాక్షి గొంతుక న్యూస్// తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు భూక్య కేశ్యాను సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట శుక్రవారం భారీగా నిరసన తెలిపారు. తమ పిల్లల విద్యకు అంకితభావంతో సేవలందిస్తున్న,ఉపాధ్యాయుడిని అకారణంగా సస్పెండ్ చేయడం, అన్యాయమని. తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భూక్య కేశ్యా సస్పెన్షన్ కారణంగా పాఠశాలలో బోధన పూర్తిగా దెబ్బతిందని, విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. తక్షణమే ఉపాధ్యాయుడిని విధుల్లోకి తీసుకోకపోతే, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు మరింత తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు నినాదాలు చేస్తూ ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించారు. గ్రామ విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన ఉపాధ్యాయుడిని ఇలా సస్పెండ్ చేయడం ప్రజలకు నచ్చదని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మాజీ ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు టేకుమట్ల బాబురావు, గద్దల సురేష్, మేడ రామయ్య, మేడ నాగన్న, గోవింద బిక్షం, పాలకుర్తి రమేష్, గోవింద ఉపేందర్, గోవింద నాగరాజు, గుంటేటి మంగయ్య, పసలాది రవి, తదితరులు పాల్గొన్నారు

# ఆరుట్ల గ్రామంలో బిసి రిజర్వేషన్ 42 శాతం ఇవ్వాలని రౌండ్ టేబుల్




మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో బిసి రిజర్వేషన్ 42 శాతం ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రజాసంఘాల అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ అధ్యక్ష వహించిన ప్రసంగిస్తూ, స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ జనాభా లెక్కలో 60 శాతం ఉన్న బీసీలు రిజర్వేషన్లు పొందడంలో చాలా వెనుకబడినారు. జనాభా ప్రతిపాదిక మీద వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వ అసెంబ్లీలో 42 శాతం కల్పిస్తూ తీర్మానం చేయడం జరిగింది. కానీ గవర్నర్ దాన్ని ఆమోదించలేదు తక్షణమే సంతకం పెట్టి రాష్ట్రపతి కి పంపించాలని, ప్రధానమంత్రి ఒక బీసీ అని చెప్పుకుంటూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో విఫలమైతున్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, కాంగ్రెస్ ఎంపీలు 8 మంది, ఎంఐఎం ఎంపీ ఒకరు మొత్తం 1 7 మంది కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్లో రాజ్యసభలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ వచ్చేలా చూడాలని ఆయన అన్నారు. రాజనామా చేసైన ప్రతి ఒక్కరిని ప్రజలలో పోరాట స్ఫూర్తిని తీసుకువచ్చి కేంద్రం మెడల్వంచైనా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే విధంగా చూడాలి. ప్రజాక్షేత్రంలో దోషులుగా మిగిలిపోతారు. మీ ప్రయాణం ఏమిటో ప్రజలంతా ఇంకా చూస్తున్నారు. ప్రజలందరూ ప్రజాప్రతినిధులు మీపైన నమ్మకంతో ఉన్నారు. బీసీ రిజర్వేషన్ చేయాల్సిన బాధ్యత మీదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షులు కావలి బుగ్గ రాములు, మాజీ కో ఆప్షన్ సభ్యులు మంచాల్ ఎండి సలాం, ఎండి ఇసుబ్ అలీ, అడ్వకేట్ మంకు మురళి, మాడుగుల కృష్ణ గౌడ్, గుడిమల్ల చంద్రయ్య ముదిరాజ్, అనంగళ్ళ పరమేష్, ప్రజాగళం దామెర భూపాల్, గొర్ల కాపరి అధ్యక్షులు చిందం జంగయ్య, చిందం శ్రీశైలం, ఉదరి నరసింహ, మంకు వినోద్, నూకం సత్తయ్య ముదిరాజ్, దాసరమౌని మారయ్య ముదిరాజ్, కాటి బీరప్ప, రావుల చంద్రయ్య, యాదయ్య ముదిరాజ్, నూతన గంటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు లేకతో తెలంగాణ సరిహద్దుల లో హై అలర్ట్







వెంకటాపురం అక్టోబర్ (24) మన సాక్షి గొంతుక న్యూస్ రిపోర్టర్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, మరియు వాజేడు మండలం ప్రాంతాలలో మావోయిస్టులు బందుకు పిలుపునివ్వడంతో దుకాణదారులు మరియు వ్యాపారస్తులు మావోయిస్టులు బందుకు మధ్యాహ్నం దాకా షాపులు మూసి ఉన్నారు. మావోయిస్టులని ఆపరేషన్ కగార్ ద్వారా తమ పార్టీ నాయకులను, సభ్యులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్య చేయడాన్ని నిరసిస్తూ.. ఈ నెల 18 నుంచి 23 వరకు నిరసన వారాన్ని పాటించిన మావోయిస్టులు శుక్రవారం భారత్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ ఒక లేఖ కూడా విడుదల చేశారు. ఒక వైపు బంద్ ను విజయవంతం చేయాలని మావోయిస్టులు విశ్వ ప్రయత్నాలు చేస్తుండగా.. మావోయిస్టుల బంద్ ను విచ్ఛిన్నం చేయడానికి పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తెలంగాణా, ఆంధ్ర, ఛత్తీస్గడ్ సరిహద్దులో హై అలెర్ట్ ప్రకటించి, పెద్ద ఎత్తున భద్రతా బలగాలు పోలీసులు మోహరించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులను ప్రశ్నిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజా ప్రతినిధులను మైదాన ప్రాంతాలకు తరలి వెళ్లాలని పోలీసులు ఆదేశించినట్లు తెలిసింది ఆంధ్రాలో చింతూరు నుండి భద్రాచలం వెళ్లే వాహనాలను కూనవరం మీదుగా మళ్లించారు. ఈ మేరకు రహదారిని మూసివేశారు. ఏజెన్సీ గ్రామాలకు నైట్ సర్వీసులను ఆర్ టీ సి నిలిపివేసింది. మావోయిస్టు పార్టీ అంతం అయిపోయిందని పోలీసు అధికారులు ప్రకటిస్తున్న తరుణంలో.. బంద్ నాడు ఏదైనా విధ్వంసం సృష్టించి మావోయిస్టులు తమ ఉనికి కాపాడుకునే అవకాశం ఉందని కల్వర్టులు, సెల్ టవర్స్, ముఖ్యమైన ప్రాంతాలలో బాంబు స్క్వాడ్ ద్వారా తనిఖీలు చేపడుతున్నారు.



## ప్రమాదాలకు నిలయంగా మారిన ఎర్రుపాలెం-
# రేమిడిచర్ల మధ్య రహదారి,

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్గత నెల రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వలన కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి కాకపోవటంతో వాహనాల రాకపోకలకు ఈ రహదారి ప్రమాదాల నిలయంగా మారిందని పలు సందర్భాలలో ఆర్టీసీ బస్సు రవాణాకు అంతరాయం కలుగుతుందని ఎర్రుపాలెం ఇతర ప్రాంతాలకు వెళ్ళి చదువుకునే విద్యార్థులకు అట%శీ%కంగా మారిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు విమర్శించారు. ఎర్రుపాలెం-రేమిడిచర్ల రెండు గ్రామాల మధ్య నిర్మిస్తున్న కల్వర్టును సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో నిలిచిపోయిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎర్రుపాలెం మండల కేంద్రానికి ప్రతిరోజు రేమిడిచర్ల గ్రామం నుండి వందలాది వాహనాల ద్వారా ప్రయాణం చేస్తుంటారని వారు తెలిపారు. ఎర్రుపాలెం నుండి రేమిడిచర్ల గ్రామానికి వెళ్లటానికి ప్రయాణించే మార్గమధ్యంలో నిర్మిస్తున్న కల్వర్టు రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ నిర్మాణ పనులు పూర్తి చేయకపోవట వలన రెండు గ్రామాలకు చెందిన ప్రజలు పలు ఇబ్బందులు చెందుతున్నారని ప్రమాదాలకు నిలయంగా ఈ కల్వర్టు మారిందని విమర్శించారు. వాహనాల రాకపోకలకు కల్వర్టుకు పక్కన ఏర్పాటు చేసిన రోడ్డు రహదారిలో మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి వర్షపు నీళ్ళు చేరి చెరువును తలపిస్తూ అద్వానంగా ఉండటంతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదని విమర్శించారు. కన్వర్షన్ రోడ్డు కు గ్రావెల్ తోలి గుంటలు పూ పూడ్చి మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం చేపట్టిన ఈ కల్వర్టు నిర్మాణ పనులు రెండు సంవత్సరాలు కావస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన నియోజకవర్గంలో కాంట్రాక్టర్ పనులు జాప్యం చేస్తున్న ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. పనుల జాప్యం వలన ఎన్ని ప్రమాదాలు సంభవించిన అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. కల్వర్టు నిర్మాణ పనులలో ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతూ పనులు పూర్తి చేయకపోయిన పట్టించుకోవటం లేదని వాహనదారులు ప్రమాదాలకు గురైపోతున్న అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యాన్ని విడనాడి కల్వర్టు నిర్మాణాన్ని వెంటనే పూర్తి పూర్తిచేసేలాగా చర్యలు చేపట్టాలని నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ ను వేరొక కాంట్రాక్టర్ కు అప్పగించి త్వరితగతిన పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు నిలువరించేందుకు ప్రజల ఇబ్బందులు తొలగించే విధంగా కల్వర్టు పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వరరావు,నాగులవంచ వెంకట్రామయ్య కొండేపాటి గురవయ్య చలమాల సత్యనారాయణ పుల్లారావు కొండపాటి శివయ్య కొమ్మూరి నరసింహారావు నాగులవంచ సత్యనారాయణ కొండపాటి సుబ్బారావు పొట్టేటి వెంకటనారాయణ రెడ్డి దివ్వెల వీరాంజనేయులు తలపరెడ్డి సీతారెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిండిప్రోలు జూనియర్ కళాశాలకు ఒకేషనల్ నూతన
# భవనాన్ని ఏర్పాటు చేయాలి



తిరుమలాయపాలెం అక్టోబర్ 24 //మన సాక్షి గొంతుక న్యూస్// పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్స్ నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ డిమాండ్ చేశారు శుక్రవారం పిడిఎస్యు ఆధ్వర్యంలో పిండి పోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యు.సభ్యత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది జూనియర్ కళాశాలకు ఒకేషనల్ నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలి. ఈ సమస్యల మీద పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు తక్షణమే స్పందించాలి అని వారు అన్నారు . సుమారుగా ఆ కళాశాలలో 350 మంది విద్యార్థులు చదువుకుంటుంటే విద్యార్థులకు సరిగా బాత్రూమ్స్ లేక ఇబ్బందులు పడుతుంటే విద్యార్థులకు తాగునీటి సమస్యలు ఉంటే ప్రభుత్వం అధికారులు ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వవరిస్తున్నారు వర్షం వస్తే ఆ కళాశాల చెరువు లాగ మారిపోయిన పరిస్థితి అక్కడ ఉంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలి ఈ ప్రభుత్వాలు ఎలాంటి స్పందన లేదు ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డిఐఓ ఏమి పట్టించుకోకుండా ఆఫీసుల వరకే పరిమితమైన పరిస్థితి ఖమ్మం జిల్లాలో ఉంది తక్షణమే జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు.ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ. పి డి ఎస్ యు అనేక పోరాటాలు నిర్వహించడం జరుగుతుంది. దాంట్లో బాగానే పి. డి.ఎస్.యు.సభ్యత్వం నిర్వహించారు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని హైస్కూల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పెట్టకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఉపాధ్యాయులు లేక వెనక ఇబ్బందులు పడుతూ ఉంటే విద్యార్థులు ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా శాస్త్రీయ విద్య సాధనకై విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు. పోరాటాలు నిర్వహిస్తుంటే విద్యార్థి సంఘాన్ని అణచివేయాలని ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు చేసిన విద్యార్థి సంఘం కామ్రేడ్ జార్జి రెడ్డి శ్రీపాద శ్రీహరి అమరవీరుల ఆశయాల సాధన కోసం అనేక పోరాటాలు కొనసాగిస్తుంది ఆ నాటినుంచి ఈ నాటిదాకా విద్యారంగ సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించి విజయాలను సాధించుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ఇంతవరకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ సిపు ఫీజు రీయింబర్స్ స్కాలర్ సిపు విడుదల చేయకుండా ఉన్న పరిస్థితి కనపడతా ఉంది తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు కళాశాలలో డిగ్రీచదువుకుంటున్న విద్యార్థులు సర్టిఫికెట్లు ఇవ్వాలంటే ప్రైవేటు యజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తుంది ఈ సమస్యను పరిష్కరించాలని వారు అన్నారు పెండింగ్ లో ఉన్న స్కాలర్ సిపు ఫీజు రీయింబర్స్ చేయాలి హాస్టల్స్ కి సొంత భవనాలను ఏర్పాటు చేయాలి ఒక్కొక్క ఎమ్మెల్యేలకు రెండు లక్షల 50 వేలు జీతాలు ఇస్తారు కానీ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్ సిపు వేయకుండా పక్కదారి పట్టిస్తున్నారు తక్షణమే విద్యారంగ సమస్యను పరిష్కరించాలని వారన్నారు విద్యారంగ సమస్యలు పరిష్కరించిన యెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు అజయ్ సాయి వంశి పాల్గొన్నారు.